# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.29.10.2025.**

**ప్రయాణికుల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ట్రాఫిక్ నియంత్రణ**

రహధారులపై వాహనధారులు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ట్రాఫిక్ నియంత్రణ

మొంథా తుపాను నేపథ్యంలో ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ, ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పూర్తి అప్రమత్తంగా ఉండేందుకు అన్నీ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారి స్వీయ పర్యవేక్షణలో పటిష్టమైన బంధోబస్తే ఏర్పాటు చేయడం జరిగింది.

నగర పోలీసు కమిషనర్ గారి ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో వర్షాల వలన నీరు నిలిచి ఉండే రహధారులను మరియు రోడ్లను గుర్తించి ఆయా ప్రదేశాలలో ప్రయాణికుల సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా చేసుకుని అన్నీ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

వాగులు వంకలు పొంగి రోడ్ల మీదకు నీరు ప్రవహిస్తున్న క్రమంలో ఆ రోడ్ల మీద వాహనదారులు ప్రయాణం చేయకుండా తగు చర్యలు తీసుకుంటూ ప్లకార్డులు మరియు బ్యానర్లను ఏర్పాటు చేసి ఆ రోడ్లను బ్లాక్ చేసి ప్రత్యానామ మార్గాల ద్వారా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

కురిసిన వర్షాలకు రోడ్లపై నిలిచిన నీరు వలన వాహనధారులు ఇబ్బందులను పడకుండా ఉండేందుకు పోలీసు అదికారులు మరియు సిబ్బంది ఆయా ప్రదేశాలలో ప్లకార్డుల ద్వారా, బ్యానర్ల ద్వారా మరియు మైకుల ద్వారా సమాచారం అంధిస్తూ వారి ప్రయాణాన్ని సులభతరం చేసినారు మరియు మోటర్ల ద్వారా త్వరితగతిన నిలిచిన నీరును తొలగించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది.

డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం ట్రాఫిక్ రాద్దీని పర్యవేక్షిస్తూ ఎక్కడా ప్రమాదాలు జరుగకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

* * *